

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

19 ఫిబ్రవరి 2026 పేజీలు : 08




## దామవరం విమానాశ్రయ భూముల్లో..

# అవినీతి గద్దలు




**వి**మానాశ్రయం వస్తుందని నెల్లూరు జిల్లావాసులు మురిసిపోతున్నారు. కానీ దామవరం రైతులు మాత్రం కన్నీరు కరుస్తున్నారు. అవినీతి గద్దలు ఒక వైపు.. రెవెన్యూ అధికారులు కొంతమంది మరో వైపు.. పారిశ్రామిక బడాబాబులు మరోవైపు.. రాజకీయ ప్రముఖులు కొంతమంది ఇంకోవైపు... రైతులు పరిహారాన్ని మింగే తిమింగిలాల్ల అక్కడ చేరడంతో రైతులు బతుకు బస్టాండ్ అవుతోంది. రెవెన్యూ అధికారులు క్రెబ్స్ కంపెనీ కనుసన్నల్లో దామవరం గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తుందన్న విమర్శలు పెల్లుబోకుతున్నాయి. బ్రోకర్లే సాక్షిదారులుగా.. మరి అసలైన రైతులకు అన్యాయం చేస్తున్నారన్న ఆవేదనను పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. రైతు జీవితంతో చెలగాటం ఆడుతూ వారి కన్నీరుతో విమానాశ్రయం నిర్మిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. వివరాలిలా ఉన్నాయి.

- ఏసీబీ వలలో చిక్కిన తహసీల్దార్
- అదే బాటలో మరికొంత మంది..
- ఏసీబీ చేతిలో రెవెన్యూ అధికారుల చిట్టా
- న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించిన రైతులు
- క్రెబ్స్ కనుసన్నల్లో దామవరం గ్రామసభలు



నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :



**నె**ల్లూరు జిల్లా దగదర్తి మండలం దామవరం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విమానాశ్రయ ప్రక్రియ రైతుల్లో అలజడి రేపుతుంది. విమానాశ్రయ ఏర్పాటును రైతులు స్వాగతిస్తున్నప్పటికీ.. వారికి చెల్లించే పరిహారంలో చోటు చేసుకున్న అవకతవకలు, అక్రమాలను ప్రశ్నిస్తున్నారు. మొత్తం 1350 ఎకరాలు సేకరించాల్సి ఉండగా, 950 ప్రభుత్వం సేకరించి ఉంది. మిగత దానిలో 418.14 సెంట్లు సేకరించాలి. దానిలో భాగంగా దామవరంలోని సర్వేనెంబర్ 1/1లో 700 ఎకరాలు గ్రామ రైతులు పేరుపై శాశ్వత కౌలు ద్వారా ప్రభుత్వంవారు ఇచ్చి ఉన్నారు. ఈ భూమికి సంబంధించి గ్రామంలో 1928, 1950, 1960లో హక్కు దారులు వారి వారసులు పేర్లపై విస్తీర్ణంలు నమోదు చేసి ఉన్నారు. కానీ, ఇవన్నీ ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు పరిగణలోకి తీసుకోకపోవడం అన్యాయమని ఆవేదన చెందుతున్నారు. వీసబడి దారుల నుంచి ఎవరెవరు కొన్నారో వారి పేర్లను చెప్పకుండా ప్రస్తుతం ఫలానా అసలు హక్కుదారుల నుండి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా కొన్ని ఫేక్ డాక్యుమెంట్ ద్వారా బ్రోకర్స్ విక్రంచిన అగ్రిమెంట్‌లను పరిగణలోకి తీసుకొని అసలు రైతులకు అన్యాయం చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన రైతులకు భూమిని చూపించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ..

మిగతా 2



## నేటి నుంచి..

# రంజాన్ మాసం

నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :

**రం**జాన్ మాసం ఇస్లామిక్ చంద్ర క్యాలెండర్‌లో తొమ్మిదవ పవిత్ర నెల, దీని మొదలు నెలవంక దర్శనంపై ఆధారపడి ఉంటుంది. 2026లో భారతదేశంలో ఫిబ్ర వరి 18 సాయంత్రం నెలవంక కనిపించ డంతో గురువారం (ఫిబ్రవరి 19) నుంచి ప్రారంభం కానుంది. సౌదీ అరేబియా నుంచి, అలాగే స్థానిక మసీదుల నిర్ణయం ఆధారంగా ఖరారైంది. 31 సంవత్సరాల తర్వాత ఫిబ్రవరిలో రంజాన్ మొదలవుతోంది.

*ఉపవాస నియమాలు :* సూర్యోదయానికి ముందు సెహ్రీ తిని, సూర్యాస్తమయం వరకు (ఇఫ్తార్) ఆహారం, నీరు ముట్టుకోకుండా ఉపవాసం ఉంటారు. ఈ నెలలో ఖురాన్ పఠనం, ప్రార్థనలు, దాన ధర్మాలు చేస్తారు.ముగింపు పండుగ నెల రోజుల తర్వాత మరో నెలవంక దర్శనంతో ఈద్ అల్-ఫితర్ (మార్చి 19 లేదా 20) జరుపుకుంటారు. రంజాన్ ఉపవాస దీక్ష ముస్లింలకు ఇస్లామ్ మతం ఐదు స్తంభాలలో ఒకటి, ఇది ఆధ్యాత్మిక శుద్ధి, ఆత్మనియంత్రణ, దానధర్మాలను పెంపొందించడానికి ఉద్దేశించబడింది.

-మిగతా 2లో

## కోవూరు సీహెచ్‌సీని వంద పడకల హాస్పిటల్‌గా

# అప్‌గ్రేడ్ చేయండి



- కోవూరు, కొడవలూరు, విడవలూరు మండలవాసుల వైద్య సేవలకు కోవూరులోని సీహెచ్‌సీ మాత్రమే ఆధారం
- పెరిగిన జనాభా, వైద్య అవసరాలకు ప్రస్తుతమున్న వైద్యశాల సరిపోవడం లేదు
- 100 పడకలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా స్పెషలిస్ట్ వైద్య సేవలు అందుతాయి
- శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

**కో**వూరు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా ప్రస్తుతం ఉన్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం శాసనసభలో ఆమె మాట్లాడుతూ.. కోవూరుతో పాటు విడ వలూరు, కొడవలూరు మండలాలకు చెందిన దాదాపు 2 లక్షల మంది ప్రజలకు ఈ ఆసుపత్రే ప్రధాన వైద్య కేంద్రమని పేర్కొన్నారు. పెరుగుతు న్న జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న 50 పడకల సామర్థ్యం ఏమాత్రం సరిపోవడం లేదని, దీనివల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరు పట్టణం భౌగోళికంగా ముంబై జాతీయ రహదారి (ఎన్‌హెచ్-16), కృష్ణపట్నం పోర్ట్-బళ్లారి జాతీయ రహదారి (ఎన్‌హెచ్-67)ల మధ్య ఉండగా.. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆమె వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను అత్యవసరంగా నెల్లూరు తరలించే

-మిగతా 2లో

- సంపద సృష్టి ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు అద్దం పడుతుంది 2026-27 రాష్ట్ర బడ్జెట్
- విద్యా రంగానికి 11 శాతం కేటాయింపు చారిత్రాత్మకం
- మెగా డీఎస్సీతో నిరుద్యోగుల కళ్లలో వెలుగులు
- గత పాలకుల నిర్లక్ష్యంతో పడిపోయిన విద్యా ప్రమాణాలు
- బడ్జెట్ సమావేశాలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## సంపద సృష్టే ధ్యేయంగా విద్య-వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసే

# ఆదర్శ బడ్జెట్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బడ్జెట్ అనేది ఆదాయ వ్యయాల పట్టిక కాదని ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు దర్పణమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'సంపద సృష్టి' సిద్ధాంతం ద్వారానే పేదరికం లేని సమాజాన్ని నిర్మించగలమని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనుల కోసం 53 వేల 915 కోట్లు కేటాయించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. 2026 - 27 బడ్జెట్ ద్వారా రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పనలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పని తీరును ప్రశంసిస్తూ విద్యా రంగానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా 36 వేల 107 కోట్లు అంటే మొత్తం బడ్జెట్‌లో 11 శాతం కేటాయించడాన్ని ఆమె స్వాగతించారు. మెగా డీఎస్సీకు సంబంధించి 16 వేల 347 పోస్టుల నోటిఫికేషన్ ఇచ్చి 150 రోజుల్లోనే పారదర్శకంగా భర్తీ చేయడం ద్వారా వేల కుటుంబాల్లో వెలుగులు నింపారని అన్నారు. తల్లికి వందనం పథకం లబ్ధిదారుల



సంఖ్య గతంలోని 42 లక్షల నుండి నేడు 67 లక్షల 27 వేలకు పెరిగిందని 8 వేల 745 కోట్లు ఆర్థిక భారం పెరిగిన పేద మొదటి వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 45 విద్యా శాఖ యాప్‌లను ఒకే యాప్‌గా కుదించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా తీర్చిదిద్దుతున్నారని ఆమె మంత్రి నారా లోకేష్ పనితీరును ప్రశంసించారు. వ్యవసాయ రంగానికి 53 వేల 752.12 కోట్లు గత ఏడాది కంటే 5 వేల 411 కోట్లు అదనంగా కేటాయించి రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకున్నామని ఆమె తెలిపారు. అలాగే, గృహ నిర్మాణ రంగానికి కేటాయింపులను మూడు రెట్లు పెంచి 6వేల 357 కోట్లు కేటాయించడం ద్వారా పేదల సొంతింటి కల సాకారం కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల కోసం ఏకంగా 91 వేల కోట్లు కేటాయించడం ద్వారా సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపామని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి బడ్జెట్లో కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబును కొనియాడారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర విద్యా ప్రమాణాలు 3వ స్థానం నుండి 19వ స్థానానికి పడిపోయాయని 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్ అట్టడుగు వర్గాల ఆశల వారధి మరియు స్వర్ణాంధ్ర సాధనకు దిక్సూచిగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అభివర్ణించారు. ముఖ్యమంత్రి సంపద సృష్టి మంత్రం, లోకేష్ విద్యా సంస్కరణల కలయికతో రాష్ట్రం నేడు అభివృద్ధి బాటలో పరుగులు తీస్తోందని ప్రశంసించారు. తల్లికి వందనం నుంచి మెగా డీఎస్సీ వరకు ప్రతి పథకం సామాన్యుడి జీవితంలో వెలుగులు నింపుతూ చంద్రబాబు నాయుడు విజన్ 2047 లక్ష్య సాధనలో దోహదపడుతుందని ఆకాంక్షించారు.

# నేటి నుండి రంజాన్ మాసం


*(మొదటి పేజీ తరువాయి)*

**ప్రధాన నియమాలు :** సూర్యోదయానికి ముందు సెహ్రీ (సహర్) తిని, సూర్యాస్తమయం వరకు ఆహారం, నీరు, ధూమపానం, మాంసాహారం, లైంగిక కార్యకలాపాలు పూర్తిగా నిషేధం. మందులు, ఇంజెక్షన్లు తీసుకోకూడదు. నోటిలోకి ఏదీ పోనివ్వకూడదు. సాయంత్రం సూర్యాస్తమయంతో ఇఫ్తార్‌తో ఉపవాసం విరమించాలి. సాధారణంగా ఖర్జూరం, నీటితో ప్రారంభించి భోజనం చేయాలి.

**మినహాయింపులు :** అనారోగ్యం, గర్భిణీలు, చిన్న పిల్లలు, ప్రయాణికులు, వృద్ధులు ఉపవాసం మానేసి తర్వాత ఖజా (పరిహార ఉపవాసాలు) లేదా ఫిద్యా (పేదలకు ఆహార దానం) చెల్లించాలి. అదనపు సలహాలు అంతర్గత శుద్ధి కోసం మౌనం, మంచి మాటలు మాట్లాడటం, ప్రార్థనలు (తరావీహ్), ఖురాన్ పఠనం, దానధర్మాలు పాటించాలి. ఆరోగ్యంగా ఉండటానికి సెహ్రీ, ఇఫ్తార్‌లో సమతుల్య ఆహారం తీసుకోవాలి. రంజాన్ ఉపవాస దీక్ష నుంచి మినహాయింపు పొందేవారు ప్రధానంగా ఆరోగ్యం, ప్రయాణం లేదా శారీరక పరిస్థితుల ఆధారంగా ఉంటారు. ఇస్లామ్ మతంలో ఇది శారీరక భారాన్ని పరిగణనలోకి తీసుకుని అనుమతించబడింది.

**మినహాయింపు పొందేవారి జాబితాలో అనారోగ్యులు, షుగర్, కిడ్నీ రోగులు :** ఉపవాసం వారి ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టుతుంది. వృద్ధులు, వయసు లేదా బలహీనత కారణంగా మినహాయింపు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, శిశువు ఆరోగ్యం కోసం.. ప్రయాణికులు దీర్ఘ ప్రయాణాలలో ఉన్నవారు తర్వాత పూర్తి చేయాలి. పిల్లలు, రుతుక్రమంలో ఉన్న మహిళలు యుక్తవయస్సు రాకముందు లేదా శారీరక కారణాలతో పరిహార నియమాలు ఈవారు తప్పనిసరిగా ఖజా (తర్వాత ఉపవాసాలు) లేదా ఫిద్యా (పేదలకు ఆహార దానం) చెల్లించాలి. ఉద్దేశపూర్వకంగా ఉపవాసం మానేస్తే కఫ్ఫారా (60 రోజుల ఉపవాసాలు లేదా 60 మందికి భోజనం) చేయాలి. రంజాన్ ఉపవాసం నుంచి మినహాయింపు పొందినవారు ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత లేదా ప్రయాణం ముగిసిన తర్వాత ఖజా ఉపవాసాలు పూర్తి చేయాలి. ఇది మిస్సడి రోజుల సంఖ్యకు సమానంగా, అదే నియమాలతో (సెహ్రీ నుంచి ఇఫ్తార్ వరకు) చేయాలి. ఖజా ఉపవాస విధానం మిస్సడి రోజులను ఒక్కొక్కరుగా లేదా క్రమంగా ఎప్పుడైనా పూర్తి చేయవచ్చు. రంజాన్ తర్వాత ఎంత త్వరగా మేల్కొవాలో మేల్కొవాలి. సూర్యోదయానికి ముందు సెహ్రీ తిని, సూర్యాస్తమయం వరకు ఆహారం-నీరు ముట్టకుండా ఉండటం వంటి పూర్తి రంజాన్ నియమాలు పాటించాలి. ఉద్దేశపూర్వకంగా మానేసినప్పుడు మాత్రమే కఫ్ఫారా (60 రోజులు లేదా 60 మందికి భోజనం) అవసరం.

## భారత్ పెట్రోల్ బంక్‌లో కల్తీ డీజిల్ కలకలం








**కలిగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ భారత్ పెట్రోల్ బంకులో కల్తీ డీజిల్ కలకలం రేపింది. బంకులో పోయించుకున్న డీజిల్‌లో నీరు, సుద్ద కలవడంతో ఐదు ఆటోలు, రెండు ట్రాక్టర్లు కొద్ది దూరంలోనే నిలిచిపోయాయి. తమ వాహనాల ఇంజన్లు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ.. బాధితులు పెట్రోల్ బంక్ ఎదుట వాహనాలను నిలిపి ఆందోళనకు దిగారు. వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నా, సివిల్ సప్లై అధికారులు ఏమాత్రం అటువైపు చూడకపోవడంతో వాహనదారులు సంబంధిత అధికారుల తీరు పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వందల రూపాయల డీజిల్, పెట్రోల్ పట్టించుకుంటే లక్షల విలువ చేసే వాహనాలు దెబ్బతింటున్నాయని, ఇటువంటి కల్తీ డీజిల్‌తో ప్రజల వాహనాలతో ఆటలాడే ఇలాంటి పెట్రోల్ బంకులను తక్షణమే సీజ్ చేసి తమకు న్యాయం చేయాలంటూ వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో ప్రజల ప్రాణాలకు రక్ష

- కోవూరుకి చెందిన వ్యక్తికి 2.13 లక్షలు అందించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ
- సీఎం చంద్రబాబు సీఎంఆర్ఎఫ్‌తో పునర్జన్మ ప్రసాదిస్తున్నారు
- ఆర్థిక భరోసాతో కుటుంబాలను ఆదుకుంటున్నారు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** లక్షలాది కుటుంబాలకు సీఎం చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్‌తో పునర్జన్మ ప్రసాదిస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరుకు చెందిన గట్టుపల్లి సురేష్‌బాబు అనే వ్యక్తి వైరల్ న్యుమోనియాతో బాధపడుతుండగా అందుకు సంబంధించి రూ.2.13 లక్షలను బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. కష్టకాలంలో పేద, మధ్య తరగతి వర్గాలను ఆదుకోవాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద అందజేస్తున్నారని చెప్పారు. మానవీయ పాలన అందిస్తూ ప్రజా సేవకు నిజమైన అర్థం చెబుతున్నారన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ఆసుపత్రి పాలైన అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ 20 నెలలలో కోవూరు నియోజకవర్గంలో 23 విడతలుగా 653 మంది అనారోగ్య బాధితులకు 6 కోట్ల 74 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించామన్నారు.

## కోవూరు సీహెచ్‌సీని వంద పడకల హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయండి

*(మొదటి పేజీ తరువాయి)*

క్రమంలో ట్రాఫిక్ అంతరాయం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కోవూరులోనే 100 పడకల ఆసుపత్రి ఉంటే అత్యవసర వైద్య చికిత్సలందించి ప్రాణాలను కాపాడవచ్చని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సభ దృష్టికి తెచ్చారు.

### కోవూరు హాస్పిటల్‌లో డయాలసిస్ యూనిట్

కోవూరు ప్రాంత కిడ్నీ వ్యాధిగ్రస్తుల కష్టాలను ప్రస్తావిస్తూ నెల్లూరు జీజీహెచ్‌లో ఒకే డయాలసిస్ యూనిట్ ఉండడంతో రద్దీ కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత్యంతరం లేని పరిస్థితులలో ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళ్లాల్సి వస్తుందని ఆమె వివరించారు. గ్రామీణ ప్రాంత వాసుల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోవూరు ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కోవూరు ఆసుపత్రిని 100 పడకల హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు, అధునాతన ల్యాబ్ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. దీనివల్ల జిల్లా ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్)పై ఒత్తిడి తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు.

### దామవరం విమానాశ్రయ భూముల్లో..

# అవినీతి గద్దలు

*(మొదటి పేజీ తరువాయి)*

అసలు హక్కుదారులైన రైతులు నుంచి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ఉన్నవారి పేర్లు క్రెబ్స్ కంపెనీ కొన్నట్టు చూపించిన పేర్ల జాబితాలో పెట్టి అసలు రైతులు పేర్లు చేర్చలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ సమస్య క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కరించాలని దామవరం గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామసభలు సైతం రికార్డులు పరిశీలించిన విధానాన్ని రైతులు ఆక్షేపిస్తున్నారు. కొంత మంది క్రెబ్స్ బ్రోకర్స్ చెప్పినట్లు రెవెన్యూ అధికారులు వింటున్నారని విమర్శిస్తున్నారు. విసిగి వేసారిన రైతులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి న్యాయం చేయాలని కోరారు. ఈ విమానాశ్రయ భూములు వ్యవహారాల్లో ఇటీవల దగదర్తి తహసీల్దార్ ఆస్తులపై ఏసీబీ దాడులు చేయడం.. పెద్దఎత్తున బినామీ భూములున్న విషయం బయటపడిన విషయం తెలిసిందే. మొత్తానికి రైతులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రైతులు పరిహారం విషయం ఎలాంటి నిర్ణయాలు వస్తాయో.. వేచిచూస్తే గాని తెలియవని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

# సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయుడు రవీంద్ర

- ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆదర్శం
- స్వంత నిధులతో కంచె ఏర్పాటు






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విధులపట్ల అత్యంత అంకితభావం, చిత్తశుద్ధి, సామాజికస్పృహ కలిగిన ఆత్మకూరు మండలం వెన్నవాడల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రవీంద్రకుమార్ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషి అమోఘం, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆదర్శం అని ఆగ్రామస్థులు కొనియాడుతూ ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు. ఆయన విద్యాబోధనలోనే కాకుండా ఇటీవల ఈపాఠశాలకు ప్రహరీలేక పశువులు ప్రవేశిస్తూ ఇబ్బందికరంగా ఉండడంతో స్వంత నిధులు దాదాపు 29వేల రూపాయల వెచ్చించి గ్రామవార్డుమెంబర్ పసుపు లేటి శ్రీరామ్ సహకారంతో ఇనుపకంచె (ఫెన్సింగ్) ఏర్పాటుచేశారు. శాశ్వత ప్రహరీగోడ నిర్మాణం కోసం కూడా ఆయన అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులద్వారా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని ఉచితపథకాలను పాఠశాలల్లో విద్యార్థులకోసం అమలుచేస్తున్నా ఎక్కువమంది బిడ్డలను వారి తల్లిదండ్రులు ప్రవేటు పాఠశాలల్లో చేర్చుతున్న రోజులు కాగా రవీంద్రకుమార్ తన బోధనతోనే కాకుండా తన పట్టదల,కృషితో ఆగ్రామంలోని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్న సంకల్పంతో ప్రత్యేకంగా కృషిచేస్తున్నారు. తాను పని చేసే ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ప్రయోజనాలను వివరిస్తూ ప్రవేటు పాఠశాలలకు ధీటుగా కరపత్రాలను స్వయంగా రూపొందించి ముద్రించి ఇంటింటా పంపిణి చేశారు. బడిఈడు చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు. అక్కడి వసతులను వివరించారు. ఇప్పటికే ఆయన ఆ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన బోధనగావించి ఆ విద్యార్థులు ఒకానొక సందర్భంగా వెల్లడించిన పాఠ్యాంశాలు,సాధారణ అంశాలను వెల్లడించగా అక్కడికి వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు అవాక్కయ్యారు. విజ్ఞానంతోపాటు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక అంశాల్లోకూడా వారిని బాగా తర్ఫీదుచేశారు.ఇంతటి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు రవీంద్రకుమార్ కృషి అనితరసాధ్యమని కొనియాడారు. విద్యార్థులను ఆవిధంగా తీర్చిదిద్దుతున్న విషయం గ్రామస్థులకు తెలుసు, అయినా తనవంతుగా బిడ్డలను తమ పాఠశాలలోనే చేర్చాలని, ప్రవేటువైపు చూడరాదన్న సంకల్పంతో కరపత్రాలతో, ప్రయోజనాంశాలతో తల్లిదండ్రులను ఒప్పించి బిడ్డలను ఇదే పాఠశాలలో చేర్పించేందుకు ఆయన పట్టుదలగా కృషిచేస్తున్నారు. ఆయన చేస్తున్న కృషి ఎందరెందరికో స్ఫూర్తిగా నిలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా బోధన, మధ్యాహ్నభోజనం, దుస్తులు, స్కూల్‌బ్యాగులు లబిస్తాయని, హ్యాండ్‌రైటింగ్, స్పోకెన్‌ఇంగ్లీష్, నవోదయకోచింగ్ తదితరాల్లో కూడా శిక్షన ఇచ్చి బిడ్డలను తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు చెబుతుండగా వారంతా ఆకర్షితులవుతున్నారు. ప్రవేటు స్కూళ్ళకు ధీటుగా రవీంద్రకుమార్ చేస్తున్న కృషి, ఆయన చేస్తున్నది ప్రభుత్వ విద్యావిప్లవంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇదే పరిస్థితి సర్వత్రా కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతాయని కూడా వ్యాఖ్యానిస్తున్నారు.

# రైతులతో సమావేశమైన డిప్యూటీ కలెక్టర్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలు, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మార్గదర్శకత్వంలో సోమశిల ప్రాజెక్టు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మర్రిపాడు మండలంలోని పడమటి నాయుడుపల్లి గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. హై లెవల్ కెనాల్ రిజర్వాయర్ నిర్మాణ పరిధిలో భూములు కోల్పోయిన రైతుల సమస్యలను తెలుసుకునే ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమ పొలాలకు ప్రస్తుత మార్కెట్ ధరలను దృష్టిలో ఉంచుకుని భూ నష్టపరిహారం చెల్లించాలని గట్టిగా డిమాండ్ చేశారు. గత 14 సంవత్సరాలుగా తమ గ్రామాన్ని మునక ప్రాంతంగా పరిగణిస్తూ అభివృద్ధిని నిలిపివేయడం వల్ల మౌలిక సదుపాయాలు అందని ద్రాక్షగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. 'మాకు తగిన భూ నష్టపరిహారం చెల్లిస్తే ఈ ప్రాంతాన్ని వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం' అని రైతులు స్పష్టం చేశారు. ఎన్నిసార్లు అధికారులు వచ్చి వెళ్లినా తమ సమస్యకు పరిష్కారం దొరకలేదని వాపోయారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.వెంకటరెడ్డి మాట్లాడుతూ.. భూ నష్టపరిహారం అంశాన్ని మరోసారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, ప్రస్తుత ధరలకు అనుగుణంగా పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక వీఆర్ఓ సహకారంతో సర్వేయర్లు భూముల రికార్డులను సమగ్రంగా పరిశీలిస్తారని తెలిపారు.రైతుల సమస్యలు తెలుసుకుని శాశ్వత పరిష్కారానికి కృషి చేయడానికే ఈ సమావేశం నిర్వహించామని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మస్తానయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ జి.మస్తానయ్యను బుధవారం స్థానిక మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలు పరామర్శించారు. ఇటీవల మస్తానయ్య తండ్రి మృతిచెందాడు. దాంతో విక్రమ్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డిలు డాక్టర్ మస్తానయ్య ఇంటికెళ్ళి పరామర్శించారు. మస్తానయ్య తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మస్తానయ్య, కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు, మాజీ జెడ్పిటిసి మెంబర్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, రాష్ట్ర వైసిపి మున్సిపల్ విభాగం ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైసిపి యువనాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, అనంతసాగరం మండల వైసిపి అధ్యక్షుడు బిజివేముల పిచ్చిరెడ్డి, వైసిపి పంచాయతీరాజ్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవి కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు అంబటి కృష్ణారెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు, అంద్రా సుబ్బారెడ్డి, రహీమ్, కొండా వెంకటేశ్వర్లు, మీరామొహిద్దీన్, గడ్డం శ్రీనివాసులురెడ్డి, కోర్శిపాటి వెంకటరామిరెడ్డి, తోడేటి మణి, అశోక్, మహి మలూరు శ్రీనివాసులు, జగ్రము, చెరుకూరు శ్రీనివాసులునాయుడు, జమ్మల సుబ్బారెడ్డి, కృపాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని నాగయ్యగుంట గ్రామానికి చెందిన చంద్రయ్య కుటుంబం గొర్రెలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కాలంలో అనారోగ్యంతో గొర్రెలు మృతి చెందడంతో వారు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక టిడిపి నాయకులకు వారు తెలపడంతో నాగాయగుంట గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి దృష్టికి నాయకులను తీసుకెళ్లగా ఆ కుటుంబ పరిస్థితిని విన్న ఎమ్మెల్యే చంద్రయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం అనారోగ్యం పాలై మంచంలోనున్న చంద్రయ్యను టిడిపి నాయకులు ఎమ్మెల్యే దగ్గరకు తీసుకెళ్లడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే స్పందించి ఆ కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. బుధవారం నాయకులు ఆ లక్ష రూపాయలను చంద్రయ్య కుటుంబానికి అందించారు. తన కుటుంబ ఆర్థిక పరిస్థితులను గమనించి తమకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యేకు చంద్రయ్య కుటుంబం ధన్యవాదాలు తెలిపారు.

## రంజాన్ నెల రంజాన్ నెలవంక దర్శనం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకిలో రంజాన్ నెలవంక దర్శనమైందని దీంతో ఫిబ్రవరి 19, 2026 నుండి రంజాన్ ఉపవాసాలు ప్రారంభం కానున్నాయని జలదంకి మండల జనసేన పార్టీ సొసైటీ డైరెక్టర్ ఎస్.కె జానీ తెలిపారు. దేశవ్యాప్తంగా ముస్లింలు పవిత్ర మాసాన్ని ఆత్మీయంగా ఆహ్వానించేందుకు సిద్ధమవుతారన్నారు. మసీదులలో ప్రత్యేక నమాజులు ప్రార్థనలు నిర్వహించనున్నారని, రంజాన్ సందర్భంగా రంజాన్ ముబారక్ ,శుభాకాంక్షలు తెలియజేశారు.

## నెల్లూరు జిల్లా చెస్ జట్టుకు క్రీడాకారుల ఎంపిక

**నెల్లూరు/బారకాసు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఎంపిక చేశారు. వివిధ వయో విభాగాల్లో బాలురు, బాలికలు ఉత్తమ ప్రదర్శనతో జిల్లా జట్టులో స్థానం సంపాదించారు. అండర్-13 బాలికలు బి.సంజన, వి.జన్యసాయి శరణ్య, అండర్-13 బాలురు పి.మితిలేష్, ఎన్.మహేష్, అండర్-15 బాలికలు ఎం.సుదీక్ష, ఆర్.నేహ, అండర్-15 బాలురు వి.సుశ్వంత్, ఎన్.సాయి సంతోష్, అండర్-17 బాలికలు శ్రీ మీనాక్షి, అండర్-17 బాలురు వై.సాయి చక్రధర, సి.యుగంధర్, అండర్-19 బాలికలు పి.విష్ణు సాహితి, అండర్-19 బాలురు ఇ.కీర్తి సాయి, సిహెచ్. వెంకట గోకుల్ సిద్దర్థలు ఎంపికైన క్రీడాకారులకు జిల్లా చెస్ సంఘం ప్రతినిధులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా తమ ప్రతిభను చాటుకుని జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, కోచ్‌లు క్రీడాకారుల కృషిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ఫలితాలు సాధించి జాతీయ స్థాయికి ఎదగాలని జిల్లా క్రీడా వర్గాలు ఆశిస్తున్నాయి.

## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యపై అవగాహన సదస్సు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం రామానాయుడుపల్లి గ్రామంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి మాట్లాడుతూ.. భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను కలిగి ఉండాలని సూచించారు.రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారా ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని ఆమె వివరించారు. భవిష్యత్తులో అన్ని వ్యవసాయ సేవలు, సబ్సిడీలు, ఇన్పుట్లు ఈ గుర్తింపు సంఖ్య ఆధారంగా మంజూరు అయ్యే అవకాశముందని తెలిపారు. అందువల్ల ప్రతి రైతు ఆలస్యం చేయకుండా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతులు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీ నర్సోజీ రావు, జిల్లా వనరుల వ్యవసాయ అధికారి రామ్మోహన్, వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# న్యాయవాది మా ఆస్తిని అన్యాయంగా దోచేశారు..

- బాధిత కుటుంబం ఆవేదన
- న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి




**కావలి, మేజర్‌న్యూస్ :** చట్టాన్ని రక్షించాల్సిన న్యాయవాదులే మా ఆస్తులను కొల్లగొట్టి మమ్ములను భయభక్తులు గురి చేస్తున్నారని అధికారులు ఎవరూ మాకు న్యాయం చేయటం లేదని ఆత్మహత్య శరణంగా కనిపిస్తుందని పట్టణంలోని జండా చెట్టు సెంటర్కు చెందిన ఎస్కే జుబేదా ఎస్‌కే రియాజ్ ముంతాజ్ తన ఆవేదనను వ్యక్తపరిచారు స్థానిక రైల్వే రోడ్లో జర్నలిస్టు క్లబ్ కార్యాలయంలో వారు పాత్రికేయుల సమావేశం నిర్వహించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గతంలో తమ తాత ఎస్‌కె రహీం తుల్లా జీవించి ఉన్న సమయంలో న్యాయవాది దువ్వూరు లక్ష్మీనారాయణ తండ్రి దువ్వూరు వెంకయ్య అనే వ్యక్తి పని చేసే వారిని తెలిపారు. మా తాత రహితుల్లా మరణాంతరం కుటుంబ సభ్యులంతా ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉండగా మా తాత రహీం తుల్లా దగ్గర ఉన్న ఆస్తులను అక్రమంగా దువ్వూరు వెంకయ్య తమ స్వాధీనంలో పెట్టుకొని కుటుంబ సభ్యులను కుక్కలతో బెదిరించి వెళ్ళగొట్టారని తెలిపారు. ఇదే క్రమంలో పెద్దవారమయ్యాక న్యాయవాది దువ్వూరు లక్ష్మణ నారాయణను అడగగా ఆయన పట్టించుకోలేదని తెలిపారు. మా తాత రహంతుల్లా మా కుటుంబ సభ్యులకు ఇచ్చిన ఒక వీలునామా ప్రకారం ఆయనను నిలదీయగా ఆయన మాపై దాడి చేశారని వివరించారు. అప్పట్లో మేము న్యాయవాది లక్ష్మీనారాయణపై కేసు నమోదు చేయగా ఆయన అప్పుడు లాయర్గా పరీక్షలు రాస్తున్న కారణంగా ఆయన వృత్తికి ఇబ్బంది కలుగుతుందని కేసును వెనుకకు తీసుకుంటే ఒక ఆస్తికి సంబంధించిన స్థలం మాకు కేటాయించి ఆయనే కొనుగోలు చేసి కొంత డబ్బులు మాకు ఇచ్చారని తెలిపారు. అంతే కాకుండా మిగిలిన మూడు ఆస్తులు కూడా నలుగురు చెల్లిస్తామని నమ్మించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అడిగితే దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. గతంలో కూడా ఎస్కే జుబేదా అనే నాపై కూడా దాడి చేసి గూర్కాను చించి వేశారని, ఈ దాడికి సంబంధించి అప్పట్లో కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోకుండా సదరు న్యాయవాది లక్ష్మీనారాయణ పక్క మాట్లాడుతూ మేము ఇచ్చిన కేసును వెనక్కు తీసుకోవాలని ఒత్తిడి చేశారని తెలిపారు. ఒక ఆస్తి డాక్యుమెంట్ పై చేసిన సంతకాన్ని ప్రోత్సహించేసి మిగిలిన మూడు ఆస్తులకు కూడా వర్తించేలా మార్చుకున్నారని బాధితులు ఆరోపించారు. పలుకుబడిన తమ ఆస్తులను అన్యాయంగా స్వాధీనం చేసుకున్నారని దీనిపై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని వాపోయారు. తమకు ఎక్కడికి వెళ్లినా న్యాయం జరగడం లేదని ప్రాణభయంతో బతుకుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు విచారణ చేసి తమ ఆస్తులకు తమకు దక్కేలా చూడాలని ఆక్రమణదారుల నుంచి తమకు రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని కాజేసిన తహసిల్దార్‌ను తొలగించండి



## బీకేఎంయు జిల్లా అధ్యక్షులు పి.లీలా మోహన్ డిమాండ్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని భక్తవత్సల నగర్ ప్రాంతంలో సర్వేనెంబర్ 437, 438లలో గల 54 అంకణాలు సుమారు రెండు కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని 2019 ఎన్నికలకు ముందు హడావుడిగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 225ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణ పేరుతోటి 54 అంకణాలు స్థలాన్ని తన భార్య అత్త పేరుమీద స్వాహా చేసిన తహసిల్దారుపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపి అతని వెంటనే విధుల నుంచి బహిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.లీలామోహన్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019లో స్థలాన్ని తన అత్త పేరుతో 30 అంకణాలు రిజిస్ట్రేషన్ చేయించి వెంటనే అదే స్థలాన్ని తన భార్య పేరిట గిఫ్ట్ డిడ్ కింద రిజిస్టర్ చేయించారని 2023లో 24 అంకణాల స్థలాన్ని నేరుగా తన భార్య పేరు మీద రిజిస్టర్ చేయించి అందులో ఇంటిని కూడా నిర్మించడం జరిగిందని ఇప్పటికీ అభియాన్ లో అది ప్రభుత్వ స్థలంగానే చూపిస్తుంది. అంటే ప్రభుత్వ ఉన్నతాధికారులు సైతం గురుడి గుర్తించిన మహా ఘనుడు ఆ తహసిల్దార్ అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులే ఆ స్థలాలను తన బంధువుల పేరిట స్వాహా చేస్తుంటే కంచే చేను మేసినట్లు ఉందని దీనిలో నగరపాలక సంస్థ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారుల ప్రమేయం కూడా ఉందని ఈ సంఘటనపై లోతుగా విచారణ జరిపి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి వారిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా డిఆర్వో లాగిన్‌కి తెలియకుండా జరగడం హాస్యాస్పదంగా ఉందని, ఈ సమస్యపై ఎంక్వయిరీ అధికారిగా నియమిపబడిన నెల్లూరు ఆర్డీవో త్వరగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత ఉందని వారు నేడోక ప్రకటన విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యేకి చెడ్డ పేరు తెస్తే ఊరుకునేది లేదు..

- ఊరు పేరు లేని వాళ్ళ పేరుతో పట్టాలు
- బినామీ పట్టాలతో ఎకరాల భూమి ఆక్రమణ
- విలేకరునని చెప్పుకుంటూ బెదిరింపులు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలం తూర్పు రొంపి దొడ్ల గ్రామానికి చెందిన మార్నేని రామకృష్ణ గ్రామంలో నేను విలేకరి అంటూ ఎమ్మెల్యేకి ముఖ్య అనుచరున్ని నా మాటే ఎమ్మెల్యే మాట అంటూ గ్రామ స్తులను బెదిరిస్తూ సుమారు 70 ఎకరాల భూమిని తన కుటుంబం, బినామీ, ఊరు పేరులేని వారి పేర్లు మీద బినామీ పట్టాలు సృష్టించి ఆక్రమించుకున్నారని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎంతో హుందాగా నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తుండగా ఆయన ఎలాంటి మచ్చ లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఉండగా ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యే పేరును చెడగొట్టే విధంగా ప్రచారం చేస్తున్నాడని నేను విలేకరిని నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ ప్రజలను బెదిరిస్తూ అసైన్మెంట్ భూములను ఆక్రమించుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎంతో నిజాయితీగా పేదల పక్షపాతిగా పని చేస్తుండగా ఆయన పేరును చెడ్డగొట్టే విధంగా ఈయన ప్రచారం చేసుకుంటున్నారని, నకిలీ విలేకరిగా ఉంటూ ప్రభుత్వం పేదలకు అందజేసిన భూమిని బలవంతంగా కాజేస్తున్నారనితెలిపారు. గ్రామంలో ఎంతోమంది అర్హులైన నిరుపేదలు ఉన్నారని. వారికి భూములు ఇప్పించినట్లైతే వాళ్ళ జీవితాలు మెరుగుపడతాయని ఆ పని చేయకుండా తనే ఒక్కొక్కరి పేరు మూడు నాలుగు ఎకరాలు రాయించుకొని పట్టాలు తీసుకున్నారని ఆ భూములను తనే సాగు చేసుకుంటున్నారన్నారు. కావున సదరు ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులు స్పందించి పరిశీలించి ఆ భూమిని వాస్తవమైన పేదలకు అందించాలని గ్రామస్తులు ఆ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపాటి రవికుమార్, మల్లంపాటి ప్రసాద్ నాగభూషణం, చుంచు మాలకొండయ్య, కాకి రవి, బాబు, కూండ్ల నరసింహారావు, అట్లూరి శ్రీనివాసులు, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలం పాటలు నిర్వహణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** జొన్నవాడ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నందు 2026-27 ఆర్థిక సంవత్సరంకు వివిధ లైసెన్స్ హక్కులు పొందుటకు దేవస్థానం ఏపీ టూరిజం అతిథి గృహం నందు దేవదాయ శాఖ అధికారులు సమక్షమున బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. తలనీలాలు సేకరించుకొను హక్కు గాను రూ.17.16లక్షలు (గత సంవత్సరం 15.04లక్షలు), కొబ్బరిచిప్పలు సేకరించుకొను హక్కు రూ.31లక్షలు (గత సంవత్సరం 24లక్షలు), వస్త్రములు సేకరించుకొను హక్కు రూ.32.30లక్షలు (గత సంవత్సరం 25.15లక్షలు), చాపలు, పీటలు, జంకాణా అద్దెకు ఇచ్చుకొనుట 85,500 (గత సంవత్సరం 36వేలు), గోశాలలోని ఎరువు అమ్మకంగాను ట్రక్కు 1కి 1700 (గత సంవత్సరం 1650) చొప్పున హెచ్చుపాట వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. పాదరక్షలు భద్రపరుచుట, స్క్రాప్ వస్తువులు అమ్మకం, ప్రింటింగ్ చేయుట, ప్లంబింగ్ సామానులకు ఎవ్వరు పాల్గొనకపోవడంతో వాయిదా వేశారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అశోక్‌రెడ్డి, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వెంకట శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు శ్రీనివాసులు, సుధాకర్, సిబ్బంది, పాటదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో అండర్-18 జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు

**నెల్లూరు/బారకాసు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాప్) ఆధ్వర్యంలో అండర్-18 బాలబాలికల జిల్లా స్థాయి కబడ్డీ జట్టు ఎంపికలు ఈనెల 24న నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి తెలిపారు. ఎంపికలు ఫిబ్రవరి 24 ఉదయం 7 గంటలకు నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరుగుతాయి. అండర్-18 విభాగంలో (బాలురు, బాలికలు) పాల్గొనదలచిన క్రీడాకారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. అర్హత కలిగిన క్రీడాకారులు ముందుగా www.sports.ap.gov.in వెబ్‌సైట్‌లోని సాప్ లీగ్స్ పోర్టల్ లేదా క్రెడా యాప్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతారు. పాల్గొనేవారు తమ వయస్సును నిర్ధారించే పత్రాలు, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ తీసుకురావాలని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు 8886228444, 9581372472 నంబర్లను సంప్రదించవచ్చు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పొనుగోడులో అంకమ్మ దేవత నూతన విగ్రహ ప్రతిష్ఠ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం పొనుగోడు గ్రామంలోని బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ అంకమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మానవ సేవయే మాధవ సేవగా భావించే శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ప్రముఖ నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి మరోమారు తన ఉదారతను చాటుకున్నారు గ్రామస్తుల కోరిక మేరకు విగ్రహ ప్రతిష్ఠకు విచ్చేసిన భక్తులకు కంచి పరమేశ్వర్ రెడ్డి మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేపట్టారు. రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. అలాగే భోజనాన్ని ఏర్పాటు చేసినందుకు పొనుగోడు గ్రామ ప్రజలు పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ప్రతినిత్యం రోగులకు వారి సహాయకులకు హాస్పటల్ సిబ్బందికి అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తూ ఎందరో ఆకలి తీరుస్తున్న కంచి పరమేశ్వర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని వారిపై వారి కుటుంబంపై ఆ అంకమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పొనుగోడు గ్రామస్తులు కోరుకుంటున్నారు. ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని నిరుపేదల ఆకలి తీర్చడమే ధ్యేయంగా పరమేశ్వర్ రెడ్డి చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు.

# విద్యుత్ ఉద్యోగుల సేవలకు సెల్యూట్..

- రాజేంద్రనగర్ సబ్ స్టేషన్ ఉద్యోగుల పనితీరు భేష్
- గుప్తా పార్కు వద్ద 11కేవీ జంపర్ కట్
- ప్రమాదమని తెలిసినా విద్యుత్ నిర్మాణ పనులు
- ఎట్టకేలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ
- ఏఈ, సిబ్బంది పనితీరుపై స్థానికుల హర్షం



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ.. నెల్లూరు టౌన్ డివిజన్ ఆధీనంలో ఉన్న 33/11 కేవీ రాజేంద్రనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని గుప్తా పార్క్ టవర్ వద్ద 11 కెవి జంపర్ తెగిపోవడంతో ఏర్పడిన విద్యుత్ అంతరాయాన్ని స్థానిక అసిస్టెంట్ ఇంజనీరు ఎంవి రమణయ్య ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన సరిచేసి యధావిధిగా సరఫరాను పునరుద్ధరించిన సిబ్బంది పనితీరు బేష్ అంటూ స్థానిక ప్రజలు, వినియోగదారులు అభినందనలు తెలిపారు. సేకరించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.. 33/11 కేవీ రాజేంద్రనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని గుప్తా పార్కు టవర్ వద్ద మంగళవారం రాత్రి 6 గంటల సమయంలో ఎల్ టి లైన్స్ పై కోతులు గుంపులుగా వేలాడటంతో హఠాత్తుగా జంపర్ తెగిపోయింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ అధికారులకు అందించిన సమాచారం మేరకు హుటాహుటిన రంగంలోకి దిగిన అసిస్టెంట్ ఇంజనీరు ఎంవి రమణయ్య తన సిబ్బందిని అప్రమత్తం చేసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. రాత్రివేళ ప్రమాదమని తెలిసినా ఏమాత్రం లెక్క చేయకుండా సుమారు రెండున్నర గంటల పాటు శ్రమించి 33 కెవి తోపాటు 11 కెవి బ్రేక్ డౌన్, మధ్యలో ఒకటి, రెండు చోట్ల తెగిపోయిన ఎల్‌టి లైన్స్ మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన తర్వాత తెగిపోయిన జంపర్ ను సరిచేసి, రాత్రి 8:30 గంటలకు తిరిగి యధావిధిగా కరెంట్ సరఫరాను పునరుద్ధరించడంతోపాటు గుప్తా పార్క్ పరిసర ప్రాంతమంతా విద్యుత్ వెలుగులతో నింపారు. విద్యుత్ సమస్యను పరిష్కరించడంలో రాజేంద్రనగర్ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎంవి రమణయ్య చూపిన చొరవ, సిబ్బంది బాధ్యతాయుతమైన పనితీరు పట్ల సంతృప్తితో హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు, వినియోగదారులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఇంజనీరు ఎంవి రమణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రోత్సాహం, విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలను శిరోధార్యంగా భావిస్తూ, అత్యవసర విభాగమైన విద్యుత్ పంపిణీ సంస్థ అభివృద్ధిలో కీలక భాగస్వామ్య పాత్రను పోషిస్తున్న వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంతృప్తికర సేవలందించాలన్న లక్ష్యంతో అంతరాయరహిత వాతావరణం మధ్య మరింత మెరుగైన నాణ్యమైన..నిరంతర విద్యుత్ సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నా మని తెలిపారు. పరస్పర సమన్వయంతో కూడిన టీం వర్క్ తో పనిచేస్తున్న రాజేంద్రనగర్ సబ్ స్టేషన్ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు తెలుసుకుని వెంటనే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చేస్తున్న కృషి ఫలితంగా విద్యుత్ శాఖపై మరింత నమ్మకం పెరిగేందుకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగాను కారణమవుతుండటం సంతోషంగా ఉందన్నారు.

# ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్య 4వ వార్షికోత్సవ వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులో మొదటగా శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ స్థాపించి మూడు వసంతాలను పూర్తి చేసుకొని నాలుగో వసంతంలోకి అడుగుడింది ఈ సందర్భంగా బుధవారం 4వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మండల తెలుగుదేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి విశ్రాంత డిఎం అండ్ హెచ్వో డాక్టర్ కేవ్ మాశిలామణి ఎంఈఓలు పి.రమేష్ మధుసూదనరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల కాలంలో ఈ విద్యాసంస్థ 300కి పైగా ఎంసెట్‌లో ఇంజనీరింగ్, ఫార్మెసీ సీట్లు నవోదయ లోమొట్టమొదటగా 6 సీట్లు సాధించి వింజమూరు విద్యారంగ చరిత్ర లోనే తక్కువ కాలంలోనే ఒక బ్రాండ్‌గా ముందుకు పోతుందన్నారు. అంతేకా కుండా విద్యాసంవత్సరం నుండి కావలిలో కూడా మరో బ్రాంచ్‌ను ప్రారం భించడం సంతోషదాయకమన్నారు. ఈ విద్యాలయ సంస్థల అధినేత బివిఎస్ రాజు భవిష్యత్తులో మరింత ప్రయోజనకరంగా ఈ సంస్థను నిర్వహించాలని ఆసక్తి భగవంతుడు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు మద్దూరి రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరు విద్యాసంస్థల డీన్ డి.వెంకట్రావు, సీతారామపురం బేధగర్భ స్కూల్ కరెస్పాండెంట్ నరేష్, తల్లిదండ్రులు విద్యార్థులు అధ్యాపకులు వింజమూరు ప్రజలు పాల్గొన్నారు.

# రూ.351.33 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు

- 775 కిలోమీటర్ల గుంతలు పూడ్చేందుకు రూ.4.33 కోట్లు కేటాయింపు
- 347 కోట్లతో 498 కి.మీ రోడ్లకు ప్రత్యేక మరమ్మతులు
- పాదచారులు, వాహనదారులు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- ఆర్ అండ్ బి పర్యవేక్షకు ఇంజనీరు డి.ప్రసాద్‌రావు



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో దెబ్బ తిన్న రహదారుల (రోడ్లకు)గుంతలు పూడ్చే కార్యక్రమాలతో పాటు అవసరతను బట్టి ప్రత్యేక మరమ్మత్తు పనులు చేపట్టేందుకు మొత్తం రూ 351.33 కేటాయింపుతో ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనట్లు రహదారులు, భవనాల శాఖ(ఆర్ అండ్ బి) పర్యవేక్షక ఇంజనీరు డి.ప్రసాదరావు తెలిపారు. బుధవారం నగరంలోని కొండాయపాలెం గేట్ ప్రాంతంలో ఉన్న ఆర్ అండ్ బి సర్కిల్ కార్యాలయంలో ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ.. రూ 4.33 కోట్ల అంచనాలతో 775 కిలోమీటర్ల వరకు రోడ్లకు ఏర్పడిన గుంతలు పూడ్చెందుకు చేపట్టిన పనుల్లో ఇప్పటి వరకు రూ.3కోట్ల ఖర్చుతో 530 కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ.347 కోట్లతో 498 కిలోమీటర్ల రోడ్లు పొడవు, వెడల్పు, పటిష్టతలకు సంబంధించి ప్రత్యేక మరమత్తుల లక్ష్యంతో చేపట్టిన పనుల్లో ఇప్పటి వరకు 95 కిలోమీటర్ల పురోగతితో రూ.116 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా వాహన దారులు, పాదచారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని, మితిమీరిన వేగం ప్రమాదాలకు దారితీస్తుందన్న సత్యాన్ని విస్మరించరాదన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా పలుపట్టణ ప్రాంతాలతోపాటు గ్రామాల్లో సైతం ఆర్ అండ్ బి అధికారులను సంప్రదించి నిర్దేశిత కొల మానాల ప్రకారం కాకుండా.. ఇష్టా రీతిన రోడ్ల మధ్యలో అనధికారికంగా ఏర్పాటు చేసి ఉన్న స్పీడ్ బ్రేకర్లతో పొంచి ఉన్న ప్రమాదాలను గుర్తించాలని, ముఖ్యంగా వాహనదారులు ఏమాత్రం ఏమరపా టుతో వేగం పెంచి వాహనాల నడిపినా.. స్పీడ్ బ్రేకర్ రూపంలో ఎదురయ్యే ఊహించని ప్రమాదాలతో భారీ మూ ల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. పాదచారులు, వాహనదారులకు 'ప్రధానమే.. ప్రధానం..' 'మితిమీరిన వేగం.. ప్రమాదాలకు హేతువు' అన్న సందేశాత్మక సూచనలు ఆచరణీయం కావాలని, ప్రమాద రహిత సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

# పట్టణంలో కొత్త రకం మోసం

- కేటుగాళ్ళున్నారు.. వ్యాపారస్తులు జాగ్రత్త



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో కొంతమంది వ్యక్తులు ప్రొవిజన్ స్టోర్స్, ట్రేడర్స్ షాపులనే టార్గెట్ చేస్తూ మోసాలు చేస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. కావలి పట్టణంలోని కొంతమంది వ్యక్తులు ప్రొవిజన్ షాప్‌కి వెళ్లడం ఈరోజు మా ఇంట్లో ఫంక్షన్ ఉంది సరుకులు కావాలని చెప్పి అధిక మొత్తంలో ప్రొవిజన్ సామాను తీసుకున్న తర్వాత వారు ఫోన్ పే చేస్తాము నెంబర్ పెట్టండి అని చెప్పినప్పుడు వారు ఆ నెంబర్‌కి ఫోన్ పే కొట్టేటప్పుడు అది ఫోన్ పే వెళ్ళకుండా ఏదో సమస్య లోపం ఉంది అని చెప్పి మరల కొడతానని సామాన్లు తీసుకెళ్లడం ఇది ఒక రకమైన మోసం. అలాగే ఫోన్ పే కొట్టాను వచ్చింది చూసుకోండి అని చెప్పడం, ఇంకొక రకమైన మోసంలో ఈ కేటుగాళ్లు వ్యాపారస్తుల్ని మోసం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో ప్రకాశం జిల్లాలో కావలి పట్టణంలో కూడా అక్కడక్కడ ఇటువంటి మోసాలకు కొంతమంది గురైనట్లు సమాచారం. చాతిచక్యంగా వారి మోసాన్ని పసి గట్టి తప్పించుకున్న సందర్భాలు ఉన్నాయి. కాబట్టి వ్యాపారస్తులు మీ దగ్గరికి కొనుగోలుకు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని అలాగే సీసీ కెమెరాలు అలర్ట్ లో ఉండే విధంగా చూసుకోవాలని, కావలి పట్టణ ఈ విధంగా మోసానికి గురైన కొంతమంది పట్టణ వ్యాపారస్తులు కోరుచున్నారు.

# విపిఆర్ నేత్ర నిరంతర సేవలు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డిలు పేద ప్రజల పట్ల ఉన్న మమకారంతో విపిఆర్ నేత్ర వాహనాన్ని ఏర్పాటు చేసి నిరంతర సేవలను అందిస్తూ ప్రజల ఆనందాన్ని చూసి సంతోష పడుతున్నారు. వారు చేస్తున్న సేవలను ప్రజలు ఎంతో హర్షిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా బుధ వారం మండలంలోని నంది గుంట గ్రామంలో ఏపిఆర్ నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి అధిక సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి కంటి అద్దాలను అందజే శారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన నందికుంట సర్పంచ్ చిలకల కాజారెడ్డి దేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి ఎస్సీ సెల్ నాయకులు గంగపట్ల వెంగయ్య చిలకల వెంకటరెడ్డి బసిరెడ్డి జయంతి రెడ్డిలు మాట్లాడుతూ.. వేమిరెడ్డి దంపతులు చేస్తున్న ఈ నేత్ర వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని కంటికి తగిన వెలుగును ప్రసాదించుకొని ఈ ప్రకృతిని ఆస్వాదించాలన్నారు. వారు చేసే ఈ సేవలు పేదల పట్ల వారికి ఉన్న మమకారాన్ని తెలియజేస్తుందన్నారు. ఆ దంపతులు భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు మెరు గైన సేవలను అందించే విధంగా భగవంతుడు వారికి ఆ శక్తిని ప్రసాదిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య ఎన్నపల్లి పెంచలరావు గ్రామ వాసులు తదితరులు ఉన్నారు.

# 2వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వ హణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 2వ డివిజన్ మిక్స్ కాలనీ ప్రాంతంలో అధికారులతో కలిసి బుధ వారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో అవసరమైన రోడ్లు డ్రైను కాలువలు తాగునీటి సరఫరా తదితర మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ ఆశావహుల్లో పులిమి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిని ఆశించేవారి జాబితాలో పట్టణానికి చెందిన తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి కూడా ఉన్నారు. మున్సిపల్ ఎన్నికలను నిర్వహించేలా ఎలక్షన్‌కమీషన్ భావిస్తుందన్న నేపధ్యంలో ఈచర్చలు సాగుతున్నాయి. ఆత్మకూరు మున్సిపల్ చైర్మెన్ పదవి జనరల్ మహిళలకు కేటాయిస్తే తాను రేస్‌లో ఉండాలని శైలజారెడ్డి ఆకాంక్షిస్తున్నారు. ఆమె అనాదిగా తెలుగు దేశంలో ఉండడంతోపాటు ప్రతి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయానికి తీవ్రంగా కృషిచేస్తుంది. ప్రజాసమస్యలపరిష్కారానికి, ప్రధానంగా మహిళల సమస్యల పసరిష్కారానికి, వారి సంక్షేమానికి శైలజారెడ్డి బాగా కృషి చేస్తుంటారు. ప్రధానంగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి అత్యంత అనుంగుఅనుచరురాలుగా ఉన్నారు. రామనారాయణరెడ్డి 2024 ఎన్నికల్లో ఆత్మకూరులో పోటీచేసిన సందర్భంగా ఆయన విజయం కోసం అహర్నిశలు శ్రమించారు. రామ నారాయణరెడ్డి కుమార్తె లీలాకైవల్యారెడ్డితోపాటు ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్న శైలజారెడ్డి ఆమెకు కూడా సన్నిహితురాలయ్యారు. ఆమె అనాదిగా పార్టీకోసం శ్రమిస్తుండగా పార్టీపదవులు లభించాయేతప్ప ప్రభుత్వ పదవులు రాలేదు. ఈదపా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే సమయంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మెన్ పదవి జనరల్‌మహిళ అయితే ఆమె పోటీకి ఉవ్విళ్ళూరుతున్నారు. మంత్రి ఆనం ఆశీస్సులు శైలజారెడ్డికి మెండుగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు. ఒకవేళ చైర్మెన్ పదవి ఇతర వర్గాలకు రిజర్వు అయితే ఈదపా ఏదేని నామినేటెడ్ పదవి అయినా లభించగలదని శైలజారెడ్డి ఆశాస్తున్నారు.

# అరకొర నిధులు కేటాయించడం బాధాకరం : మాలకొండరెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తరతరాల నుండి ఎదురుచూస్తున్న వెలుగొండ ప్రాజెక్టుకు అరాకొర నిధులు కేటాయించడం అన్యాయమని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు సుమారు నాలుగు దశాబ్దాలు ఉండి ఎదురు చూస్తున్న వెలుగొండ ప్రాజెక్టుకు సుమారు నాలుగువేల కోట్లు కేటాయిస్తే త్వరితగతిన వెలుగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని పేర్కొన్నారు కానీ బడ్జెట్ కేటాయింపుల్లో వెలుగొండ ప్రాజెక్టుకు 450 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు ప్రకాశం జిల్లా నెల్లూరు కడప జిల్లాలకు చెందిన వెనుకబడిన ప్రాంతాలకు సాగు నీరు త్రాగునీరు అందించి వలసలు నివారించే ఈ ప్రాజెక్టుకు భారీగా నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబును కోరారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే కనిగిరి మార్కాపురం ఉదయగిరి బద్వేల్ నియోజక వర్గాల ప్రజలు సస్యశ్యామలం చెంది పాడిపంటలతో రైతులు అభివృద్ధి చెంది వలసలు నివారించాలి అంటే ఈ ప్రాజెక్టుకు ఆరాకోరా నిధులు కేటాయించకుండా బడ్జెట్ సమావేశాల్లో ఈ ప్రాంత శాసనసభ్యులు చర్చించి భారీగా నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేసినచో ఈ మెట్ట ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది తెలిపినారు రాజకీయ పార్టీలు ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘాలు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి మెట్ట ప్రాంతానికి వరప్రసాదీని అయినా ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిధులు కేటాయించడానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి గట్టిగా కృషి చేసి త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# పడకేసిన పారిశుద్ధ్యం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని గుళించెర్ల పంచాయతీలో ప్రయాణికులు వేచి ఉండే స్థలం, సాయంత్రం అయితే గ్రామ పెద్దలు కార్యకలాపాలు చర్చించుకునే రచ్చబండ పక్కన చెత్తాచెదారంతో అపారిశుద్ధ్యం నెలకొంది. దీంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గ్రామస్తులు ఉపయోగించిన చెత్తచేదారంతో పాటు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులన్ని ఒకే చోట పడేయడంతో డంపింగ్ యార్డుల తలపిస్తుంది. రోడ్డు పక్కనే పడేయడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుంది. ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగించే స్థానిక గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దోమలు వ్యాప్తి చెందడంతో ఆ చుట్టుపక్కలనున్న నివాస గృహాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కాలంలో అప్పుడప్పుడు పెద్ద వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో దుర్వాసనతోపాటు దోమలు మరింత వృద్ధి చెందే అవకాశం ఉందని దానివల్ల వ్యాధులు మరింత ప్రబలే అవకాశముంటుందని గ్రామ ప్రజలు భయ పడుతున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో పేరుకుపోయిన పారిశుధ్యన్ని వెంటనే తొలగించి, భవిష్యత్తులో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆత్మకూరు పట్టణ సమగ్రాభివృద్ధికి బోలెడుప్రణాళికలు



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు ఆత్మకూరు పట్టణ సమగ్రాభివృద్ధికి బోలెడు ప్రణాళికలు రూపొందించామని, ఇప్పటికే బైపాస్‌రోడ్డు విస్తరణ, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్,వాకింట్‌ట్రాక్స్‌కు 7కోట్లరూపాయలు నిధులు నిధించగా పనులు ప్రారంభమయ్యాయని, ఆత్మకూరు పట్టణంలో, మున్సిపల్ పరిధిలో సిమెంటురోడ్లు నిర్మాణాలకు 5.10కోట్లు, డ్రైనేజి కాలువల నిర్మాణాలకు 2కోట్ల రూపాయలు మంజూరు చేయించానని, ఇది ఆరంభం మాత్రమేనని, ఇంకా చాలా అవసరాలున్నాయని, గుర్తించామని, ప్రాధాన్యతాక్రమంలో అన్నింటికీ నిధులు మంజూరు చేయిస్తానని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో నిలిచిపోయిన స్టేడియం నిర్మాణానికి 1.8కోట్లు మంజూరు చేయించి ఇటీవలనే పనులు ప్రారంభించామని, 1.4కోట్ల రూపాయలతో 100ఎకరాల్లో నగరవనం ఏర్పాటు చేయనున్నామని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణ అభివృద్ధి, మౌళికవసతులు, అవసరాల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పురపాలకశాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణల దృష్టికి తీసుకెళ్ళి వారి సహకారంతో మరింతగా నిధులు సాధిస్తామని ఆనం పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీకి ఇంకా చాలా అభివృద్ధి అవసరమని, ప్రణాళికాబద్ధంగా, ప్రాధాన్యతాక్రమంలో ప్రగతి సాధిస్తామని, ప్రజావసరాలను తీరుస్తామని ఆయన తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో తాను నేరుగా పర్యటించి సమస్యలు తెలుసుకున్నానని, ప్రజలనడిగి తెలుసుకున్నానని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఇంకా జరగాల్సిన అభివృద్ధి చాలా ఉందని, ఆత్మకూరు పట్టణంలో, విస్తరించబడిన ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు లేవని, అన్నింటినీ ఏర్పాటు చేసేలా ఆర్థికవనరులు సమకూర్చుకొని అంచెలంచెలుగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని రామనారాయణరెడ్డి తెలిపారు. ప్రస్తుతం సిసిరోడ్లు, డ్రైన్లకు 7.10కోట్ల రూపాయలు మంజూరుచేయించానని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 7గ్రామాల రహదారులకు డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ 27కోట్ల రూపాయలు మంజూరుచేశారని, టెండర్‌స్థాయిలో ఉన్నాయని, వీర్లగుడిపాడును జాతీయరహదారికి అనుసంధానం చేసేలా బీరాపేరుపై వంతెన నిర్మించేలా 25కోట్ల రూపాయలు మంజూరయ్యాయని ఆనం తెలిపారు. త్వరలో ఈపనులన్నీ ప్రారంభమవుతాయని ఆయన వివరించారు. ఆత్మకూరు మున్సిపాలిటీని అన్నిరంగాల్లో సమగ్రంగా అభివృద్ధిపరిచి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రామనారాయణరెడ్డి వెల్లడించారు.

## 'కాటూరి' కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**అనుమసముద్రంపేట, మేజర్ న్యూస్ :** ఏఎస్ పేట మండలం చిరమన గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, మాజీ సాగునీటి సంఘం చైర్మన్ కాటూరి జనార్ధన్‌రెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఆయన ఉత్తరక్రియలు బుధవారం చిరమన గ్రామంలో నిర్వహించారు. ఈ ఉత్తరక్రియల కార్యక్రమానికి ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలు హాజరై కుటుంబసభ్యులను పరామర్శించారు. తొలుత కాటూరి జనార్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. సీనియర్ రాజకీయ నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారివెంట నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు పులిమి రమేష్‌రెడ్డి సయ్యద్ సందాని భాష అల్లారెడ్డి ఆనందరెడ్డి, అయితా వెంకటేశ్వర్లు, ఖాదర్‌లు పాల్గొన్నారు.

## కాలేజి కరస్పాండెంట్ జన్మదినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఏ.ఎస్.ఆర్ డిగ్రీకాలేజి కరస్పాండెంట్ ఎం.సుబ్బారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం కాలేజిలో అధ్యాపకుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుఅధ్యాపకులు ఒంటేరు మల్లికార్జునయాదవ్ ఆధ్వర్యంలో సుబ్బారెడ్డిచేత జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేయించి అందరికీ పంచిపెట్టారు. సుబ్బారెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మల్లికార్జున మాట్లాడుతూ.. సుబ్బారెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని, సమాజానికి విద్యాసేవలను అందించాలని కోరారు. కళాశాల సిబ్బంది నాగేంద్ర, జి.బాలసుబ్రహ్మణ్యం, అధాప్యకులు, విద్యార్థులు సుబ్బారెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆత్మకూరులో భరించలేని కోతుల బెడద



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని వివిద ప్రాంతాల్లో కోతులబెడద తీవ్రంగా ఉంటూ జనాలు మరింతగా ఇబ్బందిపడుతున్నారు. ప్రధానంగా జెఆర్‌పేట, కొలగానిసత్రం ఏరియాల్లో కోతులు అధికంగా ఉంటూ నానా భీభత్సం సృష్టిస్తున్నాయి. ఇళ్ళలో దూరి వస్తువులను ఛిన్నాబిన్నం చేయడం, ఆహారపధార్థాలు, తినుబండారాలను ఎత్తుకెళ్ళడం, విద్యుత్, డిష్ వైర్లను ఛిన్నాభిన్నం చేస్తుండడంతో జనాలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈకోతుల సంచారంతో చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. ఎన్నిమార్లు అధికారులకు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని జనాలు వాపోతున్నారు. కోతులు ఇళ్ళలో నానాభీభత్సం చేస్తూ నష్టపరుస్తూ ఉంటాయి. సమీపంలోని చెట్లమీద ఉంటూ ఎప్పుడుపడితే అప్పుడు వైర్లమీద వ్రేలాడుతూ ఉండడం, ఇళ్ళలోకి జనాలమద్యనుండే వెళ్ళి దూరుతుండడంతో అత్యంత ఇబ్బందికరంగా ఉంటోంది. దుకాణాల వద్ద కూడా ఈకోతులు పండ్లు, కూరగాయలు, సరుకులు తదితరాలను ఎత్తుకెళుతూ నష్టపరుస్తున్నాయి. వాటిని ఏమాత్రం అదిలించినా పైకిదూకేలా భయపెడుతుంటాయి. ఈపరిస్థితిని అధికరులు గమనించి తగు చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

## మండల పరిషత్‌ని తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ

**కలిగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్‌రెడ్డి బుధవారం కలిగిరి మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. యునైటెడ్ ఫ్యామిలీ సర్వేపై సమీక్ష నిర్వహించారు ఎంపీడీవో కె. ప్రత్యూష మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, సర్వ సభ్య సమావేశాల్లో చేసిన తీర్మానాలు తదితర అంశాల గురించి వివరించారు. మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పంచాయతీల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జడ్పీ సీఈవో ఆదేశించారు. ఇప్పటికే పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష జరిపామని, ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేపడుతున్నామని ఎంపీడీవో తెలిపారు.

## వి సత్రం పరిధిలో బైక్ చోరీ

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** చెముడుగుంటలో బైక్ చోరీ జరిగింది. నెల్లూరు నగరానికి చెందిన చిలక రవీంద్ర రెడ్డి తన యూనికార్న్ బైక్‌ను ఈనాడు కార్యాలయం ఎదుట, నేషనల్ హైవే 16 వద్ద పార్క్ చేసి వెళ్లగా, తిరిగి వచ్చేసరికి కనిపించలేదు. సుమారు రూ.25వేల విలువైన బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తాగునీటి పైపులైన్ పనులకు భూమి పూజ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే దిశగా మున్సిపాలిటీ చర్యలు వేగవంతం చేసింది ఇంటింటికి త్రాగునీరు అందిస్తామని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి త్రాగునీరు ఇలా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావలి పట్టణంలోని తొమ్మిదో వార్డులో తాగునీరు పైపులైన్ నిర్మాణ పనులకు బుధవారం కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ మరియు తొమ్మిదో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు శంకుస్థాపనతో పనులు ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 70 లక్షల వ్యయంతో పైపులు నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. పట్టణంలో తాగునీరు ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో మార్చి నెలలోపు పైపులను పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఈ పనులు 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు,పట్టణ కార్యదర్శి బాబురావు తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులకు క్షేత్రస్థాయి శిక్షణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో డివిజన్‌స్థాయి గ్రేడ్4, గ్రేడ్5 పంచాయతీ కార్యదర్శులకు బుధవారం క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శులకు అన్నిఅంశాల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తుండగా అందులోభాగంగా క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఒక లేఅవుట్‌లో ప్రయోగాత్మక శిక్షణ ఇవ్వాలన్న ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు ఎంపిడివో పి.రఫీఖాన్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించగా మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, టిపివో దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు. నుడా పరిధిలోని గ్రామపంచాయతీల్లో లేఅవుట్లు వేయడానికి ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలు గురించి వారు కార్యదర్శులకు వివరించారు. లేఅవుట్లు ఏర్పాటులో కేటాయించాల్సిన రోడ్లు, సామాజికఅవసరాలకు స్థలం కేటాయింపు నిబంధనలను వారు వివరించారు. లేఅవుట్ల ఏర్పాటు, గృహాలనిర్మాణాలకు తీసుకోవాల్సిన అనుమతులు, అనుసరించాల్సిన నియమావళి గురించి ఎంపిడివో రఫీ ఖాన్, కమీషనర్ గంగాప్రసాద్, టిపివో దేవేంద్రలు వివరించారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు, ఉదయగిరి, సీతారామపురం మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో సామాజిక తనిఖీ ప్రజావేదిక



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదికకు డ్వామా పిడి గంగాభవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్ పేట మండలంలో ఏప్రిల్ ఒకటో తేదీ 2024 నుంచి మార్చి 31 2025 వరకు జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన అభివృద్ధి పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. మండలంలో మొత్తం 845 పనులకు గాను ఆరు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీల వారీగా డిఆర్పీలు నమోదు చేసిన వివరాలను ప్రజా వేదికలో చదివి వినిపించారు. ఈ మేరకు మండలంలో 49431 రూపాయలు రికవరీగా చేయనున్నట్లు తెలిపార. ఈ కార్యక్రమంలో డివిఓ విజయలక్ష్మి ఎంపీపీ పద్మజా రెడ్డి ఎంపీడీవో ప్రసన్నకుమారి ఏపీడి ప్రతాప్ రెడ్డి ఎస్ఆర్పి రవి ఏపీవో సునీల్ కుమార్ డిఆర్పిలు శ్రీనివాసులు హరీష్ పెంచల ప్రసాద్ గ్రామ పంచాయతీల సర్పంచులు ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

● ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దాసరి పల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు త్వరలో జరిగే పదో తరగతి పరీక్షలకు బాగా చదువుకొని నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఉదయగిరి, సీతారాంపురం ఎంఈవోలు టి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ వలీలు పేర్కొన్నారు. బుధవారం పాఠశాల జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పది విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకొని పరీక్షలకు సంసిద్ధులు కావాలన్నారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలన్నారు. ముందుగా విద్యార్థులు పరీక్షలు అనే భయాన్ని తొలగించుకోవాలన్నారు. అనంతరం ఇటీవల పాఠశాలలోజరిగిన ప్రీ పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను అభినందించి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, జాఫర్ మొహిద్దిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సహారీ చేసే వారికి చేయూత

▶ ట్రీస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, టీచర్ షేక్ నౌరాజ్

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం ఉపవాసాలు చేసే పేద ముస్లిం కుటుంబాలకు చేయూత అందిస్తామని పట్టణానికి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు టీచర్ నౌరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని అవసరం అయిన వారికి అందిస్తామ న్నారు. సహారిని వారి ఇంటి నందు తయారు చేయించి పంచుతామని, ఇంటి వద్దకు రాలేని వారికి వారి ఇంటి వద్దకు వచ్చి అందిస్తామన్నారు. ప్రయాణంలో వున్న వారెవరైనా ఫోన్ చేస్తే వారికి కూడా అందిస్తామన్నారు. సహర్ కావలసిన వారు 9494580902 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## కుట్ర కోణాన్ని తేలుస్తాం..

● నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన గుడిపాటి రమణయ్య కుటుంబంపై ఐదు రోజుల వ్యవధిలో జరిగిన రెండు సంఘటనలలో దాగివున్న కుట్రకోణాన్ని త్వరలో తేలుస్తామని నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు వెల్లడించారు. తాటిపర్తి గ్రామానికి చెందిన గుడిపాటి రమణయ్య బైక్‌ను తన ఇంటి ముందే మంగళవారం తెల్లవారుజామున దుండగులు తగలబెట్టిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ విషయమై బుధవారం డీఎస్పీ శ్రీనివాసరావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు రోజుల వ్యవధిలో గుడిపాటి రమణయ్య ఇంటి డోర్ కి కరెంటు పెట్టడం, అతని బైక్‌ని అతని ఇంటి ముందే తగులబెట్టిన సంఘటనపై పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. త్వరలో ఈ సంఘటనలపై దాగివున్న కుట్ర కోణాన్ని తేలుస్తామన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట నెల్లూరు రూరల్ సీఐ గుంజి వేణు, పొదలకూరు ఎస్ఐ మహమ్మద్ హనీఫ్, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

▶ విద్యాశాఖ అధికారికి బీజేపీ నేత మిడతల రమేష్ విజ్ఞప్తి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పప్పుల వీధి మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు సమస్యలు పరిష్కరించాలని మౌలిక వసతులు కల్పించాలని బిజెపి నేతలు నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తిచేశారు. 650 మంది బాలిక బాల బాలికలు కలిగిన స్కూల్లో మౌలిక వసతులు లోపించి ఉన్నాయి. గత ప్రభుత్వంలో నిర్మాణాలు చేపట్టిన 11 గదులు అసంపూర్ణంగా వదిలేశారు విద్యార్థులకు వాష్ రూమ్ సౌకర్యం కూడా నీటి కొరతతో అసౌకర్యంగా ఉంది కనీసం విద్యార్థులు తాగేందుకు తాగునీటి సౌకర్యం కూడా లేదు. స్కూల్ నందు ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ రిపేర్ చేయించాలి. బాలికల వాష్ బేసిన్ ట్యాప్లలో నీటి సదుపాయం కొరవడి ఉంది. స్కూలు వాతావరణాన్ని ఆధునికరించి బాల బాలికలకు ఉపాధ్యాయులకు కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యాశాఖ అధికారిని బిజెపి నేత కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిడతల రమేష్ పైడిమాని సృజన, ఆదినారాయణ, నరాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సామర్థ్యాలను తరగతి స్థాయికి తగ్గట్టుగా ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ఎంఈవో–2 శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని తిరుమలాపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పఠన, అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం, రిజిస్టర్లను తనిఖీ చేసి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డిపోను సందర్శించిన డిప్యూటీ సీటీఎం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్టీసీ డిపోను బుధవారం డిప్యూటీ సీటీఎం రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డిపోలోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం సిబ్బందితో సమీక్షిస్తూ డిపో అభివృద్ధికి ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలన్నారు. ప్రయాణికుల పట్ల కార్మికులు మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. మెరుగైన సేవలందించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రమేష్ కుమార్, సీఐ నాగభూషణం, ఏడీసీ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ సన్మానం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం పద్మశాలి వీధిలో గల భావనా రుషి గుడి నందు బిసివై పార్టీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ, బీసీవై పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమ గోపాల్‌ని ఘనంగా సన్మానించిన అల్లూరు మండల పద్మశాలి సంఘ నాయకులు. ఈ సందర్భంగా బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. ఆల్లూరు మండల పద్మశాలి సంఘం నాయకులు సత్కరించినందుకు ఎంతో ఆనందంగా ఉందని గత పదిహేళ్లుగా పద్మశాలి సంఘాల్లో చేనేత సంఘాల్లో నా యొక్క పోరాటాలు కార్యక్రమాలు ఉద్యమాలు ప్రజా సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేశానని జిల్లాలో ఉండే చేనేత కుటుంబాలు పద్మశాలి కుటుంబాల మన్నలను, వారి యొక్క ఆశీస్సులను పొందానని ఇన్ని కుటుంబాలు నన్ను ఆదరించినందుకు ఈరోజు బీసీవై పార్టీ గుర్తించే జిల్లా అధ్యక్షులు బాధ్యతలు అప్పగించిందని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల అధ్యక్షులు మేడ మాధవ, ఉపాధ్యక్షులు కవర్తో ప్రసాద్, సోమ రమేష్ మరియు రాష్ట్ర నాయకులు గుంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 6 మోడల్ సౌర గ్రామాలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్స హించేందుకు 'పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన' పథకం కింద జిల్లాలో ఆరు గ్రామాలను మోడల్ సౌర గ్రామాలుగా అభివృద్ధి చేయనున్న ట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. బుధవారం కలెక్టర్ వారి చాంబర్లో 'పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన'పై విద్యుత్ శాఖ అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పచ్చని, స్వచ్ఛమైన శక్తి వినియోగాన్ని పెంపొందించడం, సౌర రూఫ్‌టాప్ వ్యవస్థలను ప్రోత్సహించడం కోసం తాజా జనగణన ప్రకారం 5వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామాలను మోడల్ సౌర గ్రామాలుగా పరిగణనలోకి తీసుకుంటారని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి సౌర ఆధారిత హోం లైటింగ్ సిస్టమ్‌లు, సౌర నీటి సరఫరా వ్యవస్థలు, వ్యవసాయ అవసరాలకు సౌర పంపులు, గ్రామ రహదారులు, సామూహిక మౌలిక వసతుల వద్ద సౌర వీధి దీపాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో తొలి విడతగా మోడల్ సౌర గ్రామాలుగా లేగుంటపాడు, బిట్ర గుంట, మహిమలూరు, కలివేలపాలెం, మనుబోలు, కాకుపల్లి ఈ ఆరు గ్రామాలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ గ్రామాల్లో విద్యుత్ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రతి ఇంటికి కూడా సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయడమే ప్రధాన లక్ష్యంగా కలెక్టర్ చెప్పారు. ఈ గ్రామాల్లో ఉత్తమ ప్రద ర్శన కనబరిచిన ఒక గ్రామాన్ని జిల్లాలో మోడల్ సౌర గ్రామంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంగా రూ.కోటి మంజూరు చేస్తుందని చెప్పారు. ఈ నగదును గ్రామ సమగ్ర అభివృద్ధికి వినియోగిస్తామని వివరించారు. స్వర్ణ వార్డ్, స్వర్ణ గ్రామ కార్యాలయాల ద్వారా ఈ పథకంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జడ్పీ డిప్యూటీ సీఈఓను కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పీఎం సూర్య ఘర్ సోలార్ విద్యుత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించి, జిల్లాలో ఈ పథకాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శు క్ల పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, విద్యుత్ శాఖ ఎస్ఈ రాఘవేంద్ర, ఈఈ బాలచంద్ర, డిప్యూటీ సీఈవో మోహన్ రావు, విద్యుత్ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్ అద్దె షాపులకు బహిరంగ వేలం పాటలు

## కార్పొరేషన్‌కు భారీగా రాబడి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలోని షాపులను అద్దెకు ఇవ్వడానికి బహిరంగ వేలం కార్యక్ర మాన్ని కమిషనర్ వై.ఓ నందన్ నేతృత్వంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నెల్లూరు నగర పాలక సంస్థకు చెందిన జెవిఆర్ కాంప్లెక్స్, సుబేదార్ పేట కాంప్లెక్స్, ఎన్‌సి బిల్డింగ్స్, ప్రకాశం పంతులు కాంప్లెక్స్, ఏసి బిల్డింగ్స్ షాపింగ్ కాంప్లెక్స్‌లలోని 51 షాపులకు బహిరంగ వేలం ప్రకటన ద్వారా ఆక్షన్ నిర్వహించామని తెలి పారు. షాపులకు ఎలాంటి అద్దె బకాయిలు లేకుండా ఉన్న వాటిని మాత్రమే వేలం ద్వారా అందజేశామని, అద్దె బకాయిలు ఉండి వేలంపాటలో దక్కించు కున్నప్పటికీ వాటికి సంబంధించిన బకాయిలు పూర్తిగా మాఫీ అయ్యేం తవరకు దుకాణాలను స్వాధీనం చేయమని ప్రకటించారు. వేలం ద్వారా డిపాజిట్లుగా మొత్తం 42లక్షలు రాగా, షాపుల బకాయిలు 1.45 కోట్ల రూపాయలు వసూలు చేశామని తెలిపారు. ఈ వేలంపాట ద్వారా ఈనెల నుంచి అద్దెల రూపంలో 4.46లక్షల రూపాయలు అదనపు ఆదాయంగా రానున్నదని కమిషనర్ పేర్కొన్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్‌ను ప్రయోగిం చడం ద్వారా, న్యాయపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా బకాయిలు ఉన్న వారి నుంచి పూర్తిస్థాయిలో వసూళ్లు చేసిన అనంతరం షాపులను కొత్తగా దక్కించుకున్న వారికి మంజూరు చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల ధరావత్తుతో సుమారుగా 100 మందికి పైగా ఔత్సాహికులు బహిరంగ వేలంపాట ప్రక్రియలో పాల్గొన్నారని, హెచ్చు సంఖ్యలో పాటను దక్కించుకున్న 20 షాపుల వారికి ధరావత్తు సొమ్ము మినహాయించుకుని షాపులను స్వాధీనం చేస్తామని తెలిపారు. షాపులను దక్కించుకోని వారికి ధరావత్తు సొమ్ము తిరిగి అందజేస్తామని కమిషనర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసు బాబు, రెవెన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు చినబాబు, కృష్ణ కిషోర్, అజయ్, కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సజ్జాపురం గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభం : గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సజ్జాపురం గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మరియునెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, గుండ్లపాలెం పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ పముజుల ప్రదీప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల వరకే రాజకీయాలు ఎన్నికలు లేని వేళ కూటమి ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ మండలాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సజ్జాపురం గ్రామ అభివృద్ధికి 81.52లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంఛార్జ్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, గ్రామ సర్పంచ్ అప్పకుటి నారాయణ, ఉప సర్పంచ్ సూరేపల్లి కొండయ్య, టిడిపి నాయకులు పాశం గోపాలయ్య, యరగల కిష్టయ్య, నెల్లూరు వెంకట రమణ, పోలయ్య, యరగల శేఖర్, గంట తిరుపతయ్య, ఆనందయ్య, శివ రామయ్య, శ్రీధర్, శేఖర్, గుడి హజరత్ య్య, పెంచలయ్య, పాశం రవి, శశి, అప్పకుటి రవి, యరగల పెంచలయ్య, శ్రీరామయ్య, కె.తిరుపతయ్య, సీతయ్య,సిసింద్రీ, మస్తాన్, రాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదిత్య కళాశాల 26వ వార్షికోత్సవం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక జిపిఆర్ కళ్యాణ మండపంలో ఆదిత్య జూనియర్ కళాశాల 26వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ఆచార్య ఆదిత్య విద్యా రంగానికి చేసిన సేవలను పలువురు గుర్తుచేసుకున్నారు. ఉదయం నుంచి విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆదిత్య కళాశాల చైర్మన్ మంచి కంటి కృష్ణారెడ్డి, ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ దివంగత ఆచార్య ఆదిత్య ఏ సిద్ధాంతాల కోసం ఏ విద్యా విలువల కోసం పాటుపడ్డారో వాటిని చివరి వరకు కొనసాగిస్తామన్నారు. దివంగత ఆచార్య ఆదిత్య తమ జీవితాన్ని విద్యా విలువల కోసం , మెరుగైన విద్య కోసం దార పోశారన్నారు. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. నేడు ఆదిత్య విద్యా కళాశాల మంచి విలువలతో కూడిన విద్యను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల డైరెక్టర్ టి వెంకటరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ యమునా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల సమస్యను పరిష్కరించండి

- డయల్ యువర్ సిఎండి కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకసిరి ఫణి రాజు పిర్యాదు
- సానుకూలంగా స్పందించిన ఏపీ ఎస్ పీడీసీల్ ఎస్ఈ



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ.. నెల్లూరు టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ పరిధిలో ఉన్న ఫతేఖాన్ పేట, రమేష్ రెడ్డి నగర్ నందు రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాల సమస్యను పరిష్కరించాలంటూ డయల్ యువర్ సిఎండి కార్యక్రమంలో భాగంగా బుధవారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యాకసిరి ఫణిరాజు రాతపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వెంటనే సానుకూలంగాస్పందించిన ఏపీ ఎస్పీడీసీల్ సీఎండీ, లోతేటి శివ శంకర్ ఆదేశాల మేరకు జిల్లా పర్యవేక్షక ఇంజనీరు కే రాఘవేంద్రం తక్షణ చర్యలతో స్థానిక సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్ లక్ష్మీబాయికి ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ స్తంభాల సమస్య పరిష్కారంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు మూర్తి, చిలకా ప్రదీప్, టీడీపీ క్లస్టర్ ఇన్ ఛార్జి బాపనపల్లి శశి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 2వ డివిజన్లో లేఔట్ తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమి షనర్ వై.ఓ నందన్ స్థానిక 2వ డివిజన్ పెద్ద చెరుకూరు ప్రాంతంలో నూతనంగా నిర్మించిన రోడ్లు, డ్రైన్ కాలువలను అధికారులతో కలిసి బుధ వారం తనిఖీ చేశారు. నిర్మాణ పనుల్లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. డ్రైన్ కాలువల నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు వహించి మురుగునీరు సాఫీగా ప్రవహించేలా నిర్మాణ పనులను చేప ట్టాలని ఆదేశించారు. అనంతరం స్థానికంగా ఉన్న లేఅవుట్ నిర్మాణానికి అనుమతులను కమిషనర్ తనిఖీ చేశారు. పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం మాత్రమే లేఔట్‌లో నిర్మాణాలను చేప ట్టాలని నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.